## 65. నారాయణయనరాదా

**పల్లవి :**

నారాయణయనరాదా మీ
నాలికపై ముల్లు నాటి యున్నదా ॥నారాయణ॥

**చరణములు :**

1. పనిలేని వార్తలు నూరు అట్టె
పలుమారు వాదించి పలుకుచున్నారు
మనసున వెతలెల్ల తీరు మీ
జననము లీడేర జనులార మీరు ॥నారాయణ॥

2. ఆలుబిడ్డల పొందుబాసి వట్టి
యడవిలోపల పండుటాకులు మేసి
జాలి చెందుట వట్టి గాసి లెస్స
సంసారియై యుండి సమబుద్ధి చేసి ॥నారాయణ॥

3. తొడరి చిక్కులు బుట్టు తాను బుద్ధి
బొడమనీయడు ఒక గడియయైనాను
అడలి సంసారములోన చిక్కు
బడనేల నీ బుద్ధి బంగారుగాను ॥నారాయణ॥

4. కలుష వారధికి నావ నిన్ను
గలిసేటందుకు చక్కని ద్రోవ
ఇలలో తెలివికి దేవ దేవ
నరహరినామ కీర్తనములే లేవ ॥నారాయణ॥

5. కామక్రోధముల చాలించి పూ-
ర్వ కర్మ బంధములెల్ల తుదముట్ట త్రెంచి
శ్రీమంతుడై భక్తిగాంచిన
భద్రాచలరాముని మదిలోన యెంచి ॥నారాయణ॥

## 65. అఠాణా రాగం - ఆది తాళం

29వ మేళకర్త ధీరశంకరాభరణం జన్యం - సరిమపనిస - సనిసపదాపమగమరిస

**పల్లవి :**

i. ; పా , మగమ పా పా , పపద । దనీప పా ; । ; ; దపమా ॥
.. నా . రా . . య ణ . యన . । రా . . దా . । . . మీ . . ॥

; మ పా స సా సా , సని దా దా । ; ప దా ని రి స । నిపపద దస నినిప ॥
.. నా . లి క పై .ము. . ల్లు । . నా . టి .యు । . . న్న.దా. . . . ॥

ii. ; పా , మగమ పా పా , పపద । దసనినిప పా , । ; ; దపమా ॥
.. నా . రా . . య ణ .యన . । రా . . . . దా . । . . మీ . . ॥

; మపా రి సా సాని రిస ని ద దా । ; పదనీ రి స । నిప పద నీసని దస ॥
.. నా . లి క పై . ము. . . ల్లు । . నా .టియు . । . . న్న . దా. . . . ॥

iii. నినిప పా, మగమ పాపా , పపా । పద పదనీ దనిసా నీసరి । సరిసనిపా దనీప ॥
. . . నా . రా . . యణ .యన । రా. . . . . . . . . . . । . . దా. . . . . ॥

**చరణములు :**

1 ; స స ని పదనిపా పమరిమ రీ । సా ని స రి పమమ । రీమా పా ద ప ॥
.. ప ని . లే . . ని వా. . . ర్త । లు నూ. . . . . । . రు అ ట్టె . ॥

మా ద దా దా ద ని నిరిస నిపపా । ; మపా స సా । రిస నిదా నీ సా ॥
. ప లు మా రు వా. . . దించి । . ప లు కు చు । న్నా. . . . రు ॥

; మపా ద పా స సా సా , సా । సని సారిస నిస దా । ; ; ; దా ॥
.. మ న సు న వె త లె . ల్ల । తీ. . . . . . రు । . . . మీ ॥

; ప దా ని సా రీ , రిసా సని । పా పదని స రీమరి । సారిస నిప పదప దస ॥
.. జ న న ము లీ . డే. ర . । . జనులా. . . . । ర . . . . మీ . . రు . ॥

నినిపా

. . . నారాయణ . . .

5. ; సా స ని ప ద నీ పా ప మ రి మ । స రీ స ని స రీపమ । మరిమా పాదప ॥
.. కా మ . క్రో . . ధ ము . ల . । చా . . లిం . . . . । . . చి పూ . . ॥

మా , దాదదా ని రీ సనిపపా । ; మ పా సా స । స ద నీ సా ; ॥
ర్వ . క ర్మబం ధము లె . . ల్ల । . తు ద ము ట్టి । త్రెం . . చి . ॥

; మ పా దా ప సా ; , సా స । ని స రిమ సరీస । సని సారిస నిసదా ॥
.. శ్రీ . మం తు డై . . భ క్తి । గాం . . . . . . । చి . న . . . . . ॥

; పదా ని సా రిమ సా , రి స ని ప పా । ; ప ద ని స రీమరి । సారిస నిప
.. భ . ద్రా . చ . ల . . రా . ము ని । . మ ది . లో . . . । న . . . .

పా ద స॥ నిని
యెం . ॥ చి . నారాయణ . . .

(మిగిలిన చరణాలు 1వ చరణము వలెనే పాడదగును)